నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023
SIDDIPET
పేజీలు : 12
PAGES



సిద్దిపేట దవాఖానలో క్యాన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## వైద్యానికి పట్నం పోవాల్సిన పనిలేదు

సిద్దిపేటలోనే గాంధీ దవాఖాన తరహాలో అన్ని వైద్యసేవలు

- ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాంతక వ్యాధుల వరకు ఇక్కడే వైద్యం
- రూ.15 కోట్లతో క్యాన్సర్ బ్లాక్ ర్పాటు
- రూ.23 కోట్లతో 50 పడకల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాకు ఏర్పాటు
- జిల్లాకో మెడికల్ కాలేజీతో పేదల చెంతకు ఎంబీబీఎస్ విద్య
- స్టాఫ్ నర్సులను ఇక నుంచి నర్సింగ్ ఆఫీసర్లుగా పిలుస్తూ ఉత్తర్వులు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..

హైదరాబాద్ గాంధీ దవాఖాన తరహాలో పేదలకు వైద్యసేవలు ఇకపై సిద్దిపేటలోనే అందనున్నాయని, ప్రాథమిక చికిత్స నుంచి ప్రాణాంతక వ్యాధుల వరకు అన్ని వైద్యసేవలు ఇక్కడే అందుతాయని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేటలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన వెయ్యి పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖానను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేటలో ఇక నుంచి క్యాన్సర్‌కు సంబంధించిన కీమోథెరపీ, రేడియోథెరపీ సేవలు సైతం అందుతాయని చెప్పారు. 30 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఏర్పాటు చేశామన్నారు. 280 మంది డాక్టర్లు, 150 మంది వైద్య విద్యార్థులు 24 గంటలపాటు సేవలు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి, వెయ్యి పడకల దవాఖానను మనకిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.ఒకప్పుడు కరువు కాటకాలతో అలమటించామని, ఇప్పుడు అభివృద్ధిలో ముందున్నట్లు తెలిపారు. సిద్దిపేట అంటేనే ఒక నమ్మకం అని, దేశస్థాయిలో పేరు మార్మోగిందని చెప్పారు. సంపన్నుల పిల్లలే డాక్టర్ చదవాలన్న నానుడిని మారుస్తూ పేద పిల్లలు కూడా ఎంబీబీఎస్ చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారని తెలిపారు. – సిద్దిపేట, అక్టోబర్ 5



వైద్య విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేటలో ముదిరాజ్ ఏసీ ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## ముదిరాజ్‌లకు సముచిత స్థానం

మధ్య పేజీల్లో..

- రూ.1000 కోట్లతో మత్స్యకారులకు ఉపాధి
- ముదిరాజ్ ఫంక్షన్‌హాల్ నిర్మాణంలో సిద్దిపేట ఆదర్శం
- జిల్లాలో 98 కొత్త సొసైటీలు
- గతంలో సొసైటీ ఏర్పాటుకు మూడేండ్లు పట్టేది
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- పొన్నాల శివారులో ముదిరాజ్ ఏసీ ఫంక్షన్‌హాల్ ప్రారంభం

సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిస్తున్నారని, రూ.1000 కోట్లతో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల గ్రామ శివారులో 3 ఎకరాల స్థలంలో రూ.7.50 కోట్లతో నిర్మించిన ముదిరాజ్ ఏసీ ఫంక్షన్‌హాల్‌ను గురువారం మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో మూడేండ్లు తిరిగినా ఒక కొత్త సొసైటీ వచ్చేది కాదన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ 2 వేల సొసైటీలు ప్రారంభించి, 2 లక్షల మందికి కొత్తగా సభ్యత్వాలు ఇచ్చారని చెప్పారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 98 కొత్త సొసైటీలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కులు మత్స్యకారులకే ఇవ్వాలని నిర్ణయించిన నాయకుడు కేవలం సీఎం కేసీఆర్ మాత్రమే అని గుర్తుచేశారు. భవిష్యత్‌లో ముదిరాజ్‌ల గౌరవం పెరిగేలా అవకాశాలు కల్పిస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. – సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5



ముదిరాజ్ ఏసీ ఫంక్షన్‌హాల్ ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ముదిరాజ్ కులస్తులు

## నేటి నుంచి విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహారం



- ప్రభుత్వ దసరా కానుక
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

మెనూలో కిచిడీ, ఉప్మా, పొంగల్

8



## ఆర్టీసీ చైర్మన్‌గా ముత్తిరెడ్డి

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి రాష్ట్ర పదవి
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- సేవలకు తగిన గుర్తింపు
- హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అనుచరులు

8

## రైలు ప్రయాణం షురూ



ప్రయాణికులతో కిటకిటలాడుతున్న సిద్దిపేట రైల్వేస్టేషన్

8

సిద్దిపేట–సికింద్రాబాద్ రైలు ప్రయాణ సేవలు ప్రారంభమయ్యాయి. ఇటీవల మంత్రి హరీశ్‌రావు జెండాఊపి రైలును ప్రారంభించగా, గురువారం నుంచి రెగ్యులర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. దీంతో రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడింది. రైలు ఎక్కేందుకు ప్రయాణికులు ఉత్సాహం చూపారు. – సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 5